StudentBounty.com



Register Number

# Language — Part I — TELUGU — Paper II

**( Prose, Drama, Appreciation of Poem and Translation )**

Time Allowed : 3 Hours ] [ Maximum Marks : 80

*గమనిక :* జవాబులు వివరముగను, సూచించిన విధముగను స్వీయ పద్ధతిలో వ్రాయవలెను.

I. ఈ క్రింది వానిలో ఏవేని *మూడింటికి* పది పంక్తులకు మించని జవాబులు వ్రాయుము : 3 × 4 = 12

1) ఒంటె, సింహము వద్ద మంత్రిగా చేరిన విధమెట్టిది ?

2) ఆహార కాలుష్యం ఎట్లు ఏర్పడును ?

3) స్థానం వారి మౌనవ్రతమును గూర్చి తెలుపుము.

4) వృద్ధ శబరుడు గావించిన అకృత్యమును వ్రాయుము.

5) సంస్కృతి యనగానేమో వివరింపుము.

II. ఈ క్రింది వానిలో ఏవేని *మూడింటికి* పది పంక్తులలో జవాబులు వ్రాయుము : 3 × 4 = 12

6) కురవంజి దృశ్యరచనల గూర్చి వివరింపుము.

7) కర్షక జీవితమునకు సంబంధించిన సామెతలను తెలుపుము.

8) గోపన్న భక్త రామదాసుగా ప్రజలకు వెల్లడియైనదెట్లు ?

9) అగస్త్య మహాముని ఆశ్రమమును గూర్చి వ్రాయుము.

10) కృష్ణా పత్రిక తెలుగువారి సాంస్కృతిక, సాహిత్య, కళా రంగాలకు దర్పణము. వివరింపుము.

[ Turn over

www.StudentBounty.com
Homework Help & Pastpapers

StudentBounty.com



III. ఈ క్రింది వానిలో ఒక ప్రశ్నకు గురించి ఇరువది పంక్తులలో జవాబు వ్రాయుము : 1 × 6 = 6

11) మిత్ర భేదమును గూర్చిన కథను వ్రాయుము.

12) సంస్కృతి అనగానేమి ? సంస్కృతి నాగరికతల భేదములు తెలుపుము.

IV. ఈ క్రింది ప్రశ్నలలో ఒక్కొక్కదానికి రెండు పుటలు మించని జవాబు వ్రాయుము :

13) ప్రతిజ్ఞా యౌగంధరాయణము నాటక యందు ప్రథమాంక కథను వ్రాయుము. 1 × 10 = 10

లేదా

నాటకమునందలి, భరత వాక్యమును గూర్చియు, నాయకులను గూర్చియు వివరించుము.

14) మహాసేన మహారాజుని గూర్చి వివరింపుము. 1 × 10 = 10

లేదా

భరత రోహకుని పాత్రౌచిత్యమెట్టిది ?

V. ఈ క్రింది పద్యమును చదివి, అర్థము చేసుకొని, అందలి భావమును వ్రాసి, అది ఏ పద్యపాదమో తెలిపి, దానిలో ఏ అలంకారమున్నది, మొదలగు విశేషాంశములను వివరించుచూ భావసౌందర్యమును వ్రాయుము : 1 × 10 = 10

15) ఒక సూర్యుండు సమస్త జీవులకుఁ దానొక్కొక్కడై తోఁచు పో
లికనే దేవుడు సర్వకాలము మహాలీలన్నిజోత్పన్న జ
న్యకదంబంబులు హృత్సరోరుహములన్నానా విధానూన రూ
పకుడై యొప్పుచు నుండునట్టి హరిన్ బ్రార్థింతు శుద్ధుండనై !

VI. ఈ క్రింది వానిలో ఏవేని మూడింటిని ఆంధ్రీకరించుము : 3 × 2 = 6

16) Add fuel to fire.
17) Empty vessel make the most sound.
18) Health is wealth.
19) Man proposes God disposes.
20) Money makes many things.
21) Too much of any thing is good for nothing.

VII. 22) ఈ క్రింది వానిలో ఒకదానిని గూర్చి పది పంక్తులలో నిజ జీవితమునకు సంబంధించిన విధముగా వ్రాయుము : 1 × 4 = 4

అ) కష్ట సుఖములు కావడి కుండలు.

ఆ) దురాశ దుఃఖమునకు చేటు.

ఇ) సత్యమేవ జయతే.

లేదా

www.StudentBounty.com
Homework Help & Pastpapers

సముద్రమును గురించి వర్ణింపుము.

లేదా

ఒక పుణ్యక్షేత్రమును గూర్చి వర్ణింపుము.

VIII. ఈ క్రింది ప్రశ్నలకు తగిన విధముగా సమాధానములు వ్రాయుము : 10 × 1 = 10

23) ఆ విమానం ఏకత్వమనే పెట్రోలుతో ఎగురుతుంది.
( అన్యదేశ్య పదమును దేశ్యముగా మార్చి వ్రాయుము )

24) మానవుడు నాగరికతా శిఖరములను అధిరోహించలేడు.
( వ్యతిరేకార్థము వచ్చునట్లు వ్రాయుము )

25) క్షుధా బాధితుండు కృత్యాకృత్యంబులార యం జాలడు
స్వజన హననంబున కయినం బాలుపడుంగాని యిది
యకృత్యంబుని తలంపడు వ్యాళియు శార్ధూలియు
నిజాండశాబకంబులక్షుధా బాధం చేసికాదె భక్షించెడు
( విరామ చిహ్నములను గుర్తించుము )

26) నునుపు కొండలు దూరపు
( వాక్యమును క్రమ పద్ధతిలో వ్రాయుము )

27) వాతావరన కాలుస్యము అన్న సమస్య అనాది నుంచి అంతో ఇంతో ఉంది.
( అక్షర దోషములను సవరించి వ్రాయుము )

28) నాగేశ్వరరావుగారు ఆంధ్ర పత్రికను 1908 లో ప్రారంభించెను.
( కర్మార్థక వాక్యముగా మార్చుము )

29) <u>సీత</u> అశోకవనమున ఉండెను.
( వాచకమును వ్రాయుము )

30) దేశభాషలందు తెలుగు లెస్స.
( విభక్తి ప్రత్యయమును గుర్తించి వ్రాయుము )

31) మన ఎడ్యుకేషన్ సిస్టమ్‌లో మార్పు రావాలి.
( ఆంగ్ల పదములను తెలుగు భాషలోనికి మార్చి వ్రాయుము )

32) ఆ నగరమునందలి <u>మేడలు</u> చాల ఎత్తుగా ఉండెను.
( వచనమును వ్రాయుము )

StudentBounty.com
www.StudentBounty.com
Homework Help & Pastpapers

StudentBounty.com

www.StudentBounty.com
Homework Help & Pastpapers